**Bible Stories for Children to Read and Color**

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 17-యేసు ఇద్దరు గ్రుడ్డివారిని స్వస్థపరచుట

(Jesus Heals Two Blind Men)



సమర్పించినవారు



## *17-యేసు ఇద్దరు గ్రుడ్డివారిని స్వస్థపరచుట*

## (Jesus Heals Two Blind Men)

*మత్తయి 9:27-31*

ఒకసారి యేసు ఏమియు చూడలేని ఇద్దరు గ్రుడ్డివారిని కలుసుకున్నాడు. (ఒకసారి మీరు మీ కన్నులు మూసికొంటే గ్రుడ్డితనమంటే ఏమిటో తెలుసుకోగలరు. అంతాకూడా చీకటిగానే ఉండును.) యేసు వస్తున్నాడని ఈ ఇద్దరు గ్రుడ్డివారు విన్నారు. వారు ఆయనను వెంబడించి పెద్దగా కేకలు వేయుట ప్రారంభించినారు. "దావీదు కుమారుడా! మమ్మును కనికరించుము." అయితే యేసు "నేను ఇది చేయగలనని మీరు నమ్ముచున్నారా?" అని వారినడుగగా, వారు "నమ్ముచున్నాము ప్రభువా!" అని పలికిరి. అప్పుడు యేసు వారి కన్నులను ముట్టి "మీ నమ్మిక చొప్పున మీకు కలుగును గాక!" అని చెప్పెను. అప్పుడు వెంటనే ఆ ఇద్దరు గ్రుడ్డివారి కన్నులు తెరువబడి వారు చూడగలిగిరి.

ప్రార్థన

ప్రభువా! నీవు సమస్తమైన వారికి రక్షకుడవైనందుకు నీకు వందనములు. మేము అనేక తప్పిదములు చేసినామని తెలుసుకున్నాము. మాపాపములను క్షమించి మమ్ములనందరిని నీతో కూడా పరలోకములోనికి తీసుకొనివెళ్ళుము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

మత్తయి 28:18

యేసు చెప్పెను:" పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది."

# బైబిల్ లోని జీవులు

## గబ్బిలం



గబ్బిలము సినిమాలలో చూపించురీతిగా పిశాచి కాదు. అవి చిన్న చిన్న హానికరమైన జీవులను, పురుగులను తినుచూ మనకు ఎంతో మంచి స్నేహితులుగా ఉన్నవి. (అనేక మంది చెప్పుచున్నట్లుగా) గబ్బిలాలు గ్రుడ్డివికాదు. అవి చూడగలవు కాని అవి తమ శబ్దమును దిక్సూచి వలే వాడుచూ తిరుగుచుండును. కారణమేమనగా అవి తమ శబ్ధమును తమే చక్కగా గ్రహించగల వినికిడి శక్తిని కలిగియున్నవి.

యేసు గబ్బిలము మాదిరిగా ఉన్న గ్రుడ్డివానిని కాకుండా నిజమైన గ్రుడ్డివానినే స్వస్థపరచెను.

# కీర్తన 146

1 యెహోవాను స్తుతించండి! నా ప్రాణమా!
యెహోవాను స్తుతించు!
2 నా జీవిత కాలమంతా నేను యెహోవాను స్తుతి
స్తాను. నా జీవిత కాలమంతా నేను ఆయనకు
స్తుతులు పాడుతాను.
3 సహాయం కోసం మీ నాయకుల మీద ఆధార
పడవద్దు. మనుష్యులు నిన్ను రక్షించలేరు గనుక
మనుష్యులను నమ్ముకోవద్దు.
4 మనుష్యులు చనిపోయి, పాతిపెట్టబడుతారు.
అప్పుడు నీకు సహాయం చేసేందుకు వారు వేసిన
పథకాలన్నీ పోయినట్టే.
5 సహాయం కోసం దేవుణ్ణి అడిగేవారు చాలా సంతో
షంగా ఉంటారు. ఆ మనుష్యులు వారి దేవుడైన
యెహోవా మీద ఆధారపడతారు.
6 భూమిని, ఆకాశాన్ని యెహోవా చేశాడు. సము
ద్రాన్ని, అందులో ఉన్న సమస్తాన్ని యెహోవా
చేశాడు. యెహోవా వాటిని శాశ్వతంగా కాపాడు
తాడు.
7 అణచివేయబడిన ప్రజలకు యెహోవా సరియైన
సహాయం చేస్తాడు. ఆకలితో ఉన్న ప్రజలకు
దేవుడు ఆహారం ఇస్తాడు. చెరలోవున్న ప్రజలను
యెహోవా విడుదల చేస్తాడు.
8 గుడ్డివారు మరల చూచుటకు యెహోవా
సహాయం చేస్తాడు. కష్టంలో ఉన్న ప్రజలకు
యెహోవా సహాయం చేస్తాడు. మంచి మనుష్యు
లను యెహోవా ప్రేమిస్తాడు.
9 మన దేశంలో నివసిస్తున్న పరాయి వాళ్లను
యెహోవా కాపాడుతాడు. విధవరాండ్రు, అనాథల
విషయమై యెహోవా శ్రద్ధ తీసికొంటాడు.
అయితే దుర్మార్గుల పథకాలను యెహోవా
నాశనం చేస్తాడు.
10 యెహోవా శాశ్వతంగా పాలిస్తాడని నేను ఆశిస్తు
న్నాను. సీయోనూ, నీ దేవుడు శాశ్వతంగా పాలి
స్తాడని నేను ఆశిస్తున్నాను. యెహోవాను
స్తుతించండి!